# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం । 19 । జులై । 2023 । పేజీలు : 6




## మంత్రి క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు



**సూర్యాపేట జూలై 18 మనం ప్రతినిధిః** మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని క్యాంపు కార్యలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌లు మంత్రితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మిని ట్యాంక్ బండ్‌లో ఇసుకతో ఏర్పాటు చేసిన మంత్రి ఆకృతిని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, డీఎస్పీ నాగభూషణం, పిడి కిరణ్, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, మున్సిపల్ సిబ్బంది ప్రసాద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు






**సూర్యాపేట టౌన్ జూలై 18 మనం న్యూస్ః**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణి చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ కేక్ కట్ చేసి, పట్టణంలోని కుడకుడ రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటారు. వీరితో పాటుగా నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, ప్రధాన కూడళ్లలో కేక్ కట్‌చేసి, దేవాలయాలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని జమ్మిగడ్డ హెల్తీపై ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్య శిబిరాన్ని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మతకాల చలపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా 400లకు పైగా పలు ప్రాంతాల నుండి ప్రజలు ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్‌లు వట్టె రేణుక, రాపర్తి శ్రీను, చిరువేళ్ల లక్ష్మీకాంతమ్మ, గండూరి పావనికృపాకర్, చింతలపాటి భరత్, వల్దాస్ సౌమ్యజానీ, జహీర్, తాహేర్, అన్నెపర్తి రాజేష్, సీనియర్ నాయకులు గండూరి ప్రకాశ్, వై వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, కోడి సైదులు, కుర్ర నర్సయ్య యాదవ్, సవరాల సత్యనారాయణ, బూరబాల సైదులు, మహిళానాయకురాలు సల్మా, దండు రేణుకా, ఢీల్లీ పావని, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి మండల కేంద్రంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం తెలంగాణ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, నాయకులు రఘునందన్‌రెడ్డి, సతీష్, కౌన్సిలర్‌లు బత్తుల శ్రీను, సరిత, ప్రియలత, రాములు, యాకూబ్, వెంకన్న, ఆంజనేయులు, షకీల్, ఈశ్వరయ్య, ధానయ్య, బాబు, సుధాకర్, వీరయ్య, సత్తయ్య, దయయాదవ్, రాములు, నరేష్, చారీ, రమేష్, శంకర్, సురేష్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు సకాలంలో రుణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి

**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**



**భువనగిరి, జూలై 18 (మనం న్యూస్):** బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గత మార్చి మాసం వరకు 1269.60 కోట్లు వ్యవసాయ పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, దీనిలోనే వ్యవసాయ దీర్ఘకాలిక ఋణాలుగా 1243.31కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి 2512.91 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 401.25 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యా ఋణాలుగా 10.40 కోట్లు, గృహ ఋణాలుగా 53.28 కోట్లు అందించడం జరిగిందని, అంతే కాకుండా ప్రాధాన్యతా రంగాలకు 37.09 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. జిల్లాలో 12747 మహిళా సంఘాలకు 495.20 కోట్ల ఋణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, దీనిలో ఇప్పటి వరకు 12747 సంఘాలకు గాను 495.20 కోట్లు అందించి 84.48 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్ లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. అలాగే వీధి.. 6లో...

# గర్భస్థ శిశువు మరణం

- తృటిలో తప్పిన తల్లి మరణం
- పేరుకు వంద పడకల ఆసుపత్రి
- మధ్యాహ్నం 12 దాటితే ఒకరే డాక్టర్
- ఎమర్జెన్సీ కేసులైన, సాధారణ జబ్బులైన డాక్టర్ ఒక్కరే
- సరైన పరికరాలు లేవని చెప్పిన సూపర్డెంట్
- పరికరాలు లేకుండా ఆపరేషన్ ఎలా సాధ్యమని నిలదీసిన కుటుంబ సభ్యులు
- ఊగిసలాటలో కమలా నెహ్రు దవఖాన
- మహిళా బిఆర్ఎస్ నాయకురాలి కుటుంబానికి జరిగిన మనస్థాపం



**నాగార్జునసాగర్ జులై 18 మనం న్యూస్ ):** నాగార్జునసాగర్ సోమవారం రాత్రి వేళ పురిటి నొప్పులు మోస్తూ స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రికి వచ్చిన వింధ్య అనే గర్భిణీ స్త్రీకి జరిగిన మనస్థాపం. వివరాల్లోనికి నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ఎండి టైపు ఇళ్లల్లో నివాసముంటున్న మందా శాంతకుమారి బిఆర్ఎస్ నాయకురాలు వారి కుమార్తె పురిటి నొప్పులతో గర్భిణీ ఆసుపత్రికి వస్తే వైద్యులు సహజ ప్రసవం అవుతుందేమెనని చాలాసేపు నిరీక్షించారు . అయినప్పటికీ ప్రసవం జరగకబోయే సరికి నల్లగొండకు తీసుకు వెళ్లాల్సిందిగా డాక్టర్లు తెలిపారు అని చెప్పారు. 6లో...

# నాయీ బ్రాహ్మణులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలి

**చిట్యాల, జులై18(మనం న్యూస్ ):** నాయీ బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశం నల్గొండ జిల్లా నాయి బ్రాహ్మణ సేవ సంఘము జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్ నాయి సూచన మేరకు చిట్యాల మండల అధ్యక్షులు అంశాల శ్రవణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం చిట్యాల లోని బియన్ రెడ్డి ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలంమెట్ల అశోక్ హాజరై మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చి ఏండ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న నేటికి నాయి బ్రాహ్మణుల బ్రతుకులు మాత్రం మారుతలేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాయీ బ్రాహ్మణులకు షెడ్యూల్డ్ కులాలకు వర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని, 50 ఏండ్లకే నాయి బ్రాహ్మణులకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని, నాయి బ్రాహ్మణులకు నాయీ బంధు ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నాయి బ్రాహ్మణులందరికీ ఇండ్ల, స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, ప్రతి జిల్లా, రాజ్యసభ, శాసనసభ, మున్సిపాలిటీ, ప్రజా పరిషత్, గ్రామపంచాయతీ, దేవాలయాలలో నాయీ బ్రాహ్మణులను నామినేట్ చేయాలని, నాయీ బ్రాహ్మణ ఆయుర్వేద డాక్టర్లకు శిక్షణ ఇచ్చి జడ్పీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, క్షవరవృత్తిలోకి పెట్టుబడిదారి సంఘాల ప్రవేశాన్ని నిషేధించాలని, పేటెంట్ హక్కులు కల్పించాలని, ఎస్సీ ఎస్టీ



అట్రాసిటీ నాయీ బ్రాహ్మణులకు వర్తింపజేయాలని అశోక్ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మునుగోటి లింగయ్య, చికిలంమెట్ల సైదులు, కోశాధికారి జంపాల వెంకన్న, మండల కార్యదర్శి ఇడికుడ రాజు, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆమ రోజు శ్రీరాములు, గోవర్ధన్, మధుసూదన్, మదన్, వెంకన్న , చికిలం మెట్ల సత్తయ్య చికిల్ల మెట్ల శేఖర్ పాపయ్య ,యాదయ్య, వావిళ్ళ యాదయ్య,రాస మల్లయ్య సత్యం, శిఖలం మెట్ల లింగస్వామి, గడిగల శేఖరు, వేముల రమేష్ , వేముల యాదగిరి కాసర బాధ సత్తయ్య తిరుమల దాసు శేకర్, చికిలం మెట్ల రవి, చికిలం మెట్ల పెద్దలు, చికిలం మెట్ల వెంకటయ్య, చికిలం మెట్ల మారయ్య , అమరోజు అమ్మ రోజు సురేషు వేముల యాదగిరి, వేముల మత్స్యగిరి, ఆమరోజు మహాలింగం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నకిరేకల్, జూల్కె 18,(మనం న్యూస్):** నకిరేకల్ మెయిన్ సెంటర్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జెడ్పిటిసి మాధ ధనలక్ష్మి,నకిరేకల్ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి,కౌన్సిలర్లు, లక్ష్మణ్,సైదులు,మట్టిపల్లి వీరు,సామ శ్రీనివాస్ రెడ్డి, సోమ యాదగిరి,సైదిరెడ్డి,కృష్ణమూర్తి, రాచకొండ శ్రావణ్,చిట్యాల అశోక్,ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ 100 పీట్ల వెడల్పు ఉండాలి



**చండూరు, జులై 18( మనం న్యూస్) :** చండూరు మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్నటువంటి రోడ్డు విస్తరణ వెడల్పు 100 పీట్ల కన్న తక్కువ నిర్మాణం చేయవద్దని చండూరు మున్సిపాలిటీ కి చెందిన సి.పి.ఐ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడం వలన మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం అందజేశారు.

## క్యాంప్ కార్యాలయంలో మంత్రి జన్మదిన వేడుకలు



**మునుగోడు, జూలై 18 (మనం న్యూస్):** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు ఎంపీటీసీలు పోలగొని విజయలక్ష్మి సైదులు, లింగయ్య, ఈద నిర్మల శరత్ బాబు, బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రావిరాల కుమారస్వామి, వరికుప్పల హనుమంతు, రెడ్డిమల్ల రాం శంకర్, బుడిగపాక ఏసు, వనం లింగయ్య, మహేష్ పెరమల్ల ప్రణయ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# మోడీ మళ్ళీ వస్తే దేశం వినాశనమే

**నాగార్జునసాగర్ జూలై 18 మనం న్యూస్):** విదేశీ పర్యటనలు.. విమానాల కొనుగోలుపైనే శ్రద్ధ ధరల పెరుగుదల.. ప్రజల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వాలు దేశంలో మోడీ ప్రగతి తప్ప ప్రజల ప్రగతి లేదు నిరుద్యోగం పెరిగి కరువైన ఉపాధిఉపాధి హామీని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు కోసం పోరాటాలు నాగార్జునసాగర్ లో ప్రారంభమైన వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు దేశ ప్రధాని మోడీకి విదేశీ పర్యటనలు విమానాల కొనుగోలు తప్ప.. దేశ ప్రజల కష్టాలు ధరల పెరుగుదల ను పట్టించుకోవడంలేదని, మోడీని మళ్లీ గెలిపిస్తే దేశం నిర్వీరమవుతుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా అధ్యక్షులు విజయ రాఘవన్ అన్నారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో రెండు రోజులపాటు జరిగే ఆ సంఘం జాతీయ కమిటీ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. విజయ విహార్ లో జరిగే ఈ సమావేశాలకు ముందుగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించి సమావేశాలను ప్రారంభించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే ఆహ్వాన సంఘం అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకపక్క వరదలు మరోపక్క ధరల పెరుగుదలకు దేశ ప్రజలు అల్లాడుతున్నారని కానీ మోడీ మాత్రం విదేశీ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. విమానాలను కొనుగోలు పై పెట్టిన శ్రద్ధ ప్రజల కష్టాలపై మోడీ పెట్టడం లేదని ఆరోపించారు. 9 ఏళ్ల పాలనలో మోడీ ప్రగతి తప్ప ప్రజల ప్రగతి కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం అనేక రెట్లు పెరిగిందని ఉపాధి అవకాశాలు లేక పేద ప్రజలు అల్లాడుతున్నారని వాపోయారు. పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ఆ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని భవిష్యత్తులో ఆ పథకం లేకుండా చేయాలని లక్ష్యంతోనే మోడీ ప్రయత్నాలు చేస్తున్నాడు అని విమర్శించారు. ఉపాధి హామీ పథకంతో గ్రామీణ పేదలు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. ఉపాధి కూలీ, పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగిన పేదలకు ఉపాధి దొరకపోయిన మోడీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు మద్దతు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అప్పజెప్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మోడీ మళ్ళీ అధికారులకు వస్తే ప్రజాస్వామ్యం పూర్తిగా కూని అవుతుందని దేశం



నిర్వీరమవుతుందని చెప్పారు. ప్రాంతాలు, మతాల పేరిట ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నట్టు తెలిపారు. డబ్బు, దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్షాలను ఇబ్బందులు పెడుతూ రాజ్యమేలాలని చూస్తున్నారని చెప్పారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీలో చిలీక తీసుకురావడంతో పాటు ప్రభుత్వాలను పడగొడుతున్నారని ధ్వజమెత్తారు. పార్టీలు, జెండాలు వేరైనా ప్రభుత్వాలలో ఉండే నాయకులు వారేనని చెప్పారు. డబ్బు, మద్యంతో ప్రలోభలు చేస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందుతున్నారని విమర్శించారు గ్రామీణ పేదలను కూడా డబ్బు మద్యంతో కొనుగోలు చేసి మచ్చిక చేసుకుంటున్నారని చెప్పారు. మీడియాను సోషల్ మీడియాను మోడీ గుప్పెట్లో పెట్టుకొని అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామీణ పేదలకు చేసింది ఏమీ లేదని చెప్పారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతంగా కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు వివరించి ప్రజలను చైతన్య పర్చాలని కోరారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు పోరాటాలను సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలపై కార్యచరణ రూపొందించేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతన్న ఉపధి కూలీలు కార్మికులను సమీకరించి భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్రాల వారీగా సమీక్ష నిర్వహించారు ఆ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి ఎంపీ శివ దాసన్, వేస కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, కూన్ రెడ్డి నాగిరెడ్డి, బొజ్జ వెంకులు తదితరులు పాల్గొన్నారు.

## 95వ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వ్యవస్థాపక దినోత్సవం సాంకేతిక దినోత్సవం



**త్రిపురారం,జూలై 18 మనం న్యూస్:** త్రిపురారం మండలం లో కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ లో 18న 95వ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వ్యవస్థాపక దినోత్సవం సాంకేతిక దినోత్సవం లో భాగంగా చివరి రోజు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మసుధన్ రెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ప్రత్యేక అతిధులుగా హాజరై వ్యవసాయ రంగంలో ఐసిఏ ఆర్ కృషి విజ్ఞాన కేంద్రం చేస్తున్న కృషి గురించి చిరుధాన్యాలు అపరాల ప్రత్యేకతను వివరించారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సిహెచ్ సీతారామరెడ్డి వ్యవసాయంలో వస్తున్న నూతన సాంకేతికతను వివరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు, కృషి విజ్ఞాన కేంద్రం రైతుల క్షేత్రాలలో ప్రదర్శించే సాంకేతికతను డాక్టర్,, స్వర్ణలతాదేవి, ప్రిన్సిపాల్ చిరుధాన్యాల ప్రాముఖ్యతను డాక్టర్, ఎం లింగయ్య శాస్త్రవేత్త ఆలస్యంగా వేసుకునే వరి రకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి, సాయికిరణ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కొండేటి మల్లయ్య



**నకిరేకల్, జూలై 18 (మనం న్యూస్):** హైదరాబాద్ విజయవాడ హైవేపై కామినేని ఆసుపత్రి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి వట్టిమర్తి గ్రామానికి చెందిన యువకులు కిందపడ్డారు. బాధిత యువకులకు తీవ్ర గాయాలు కావడంతో ప్రత్యేక వాహనంలో కామినేని ఆసుపత్రికి తరలించి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందజేయాలని సూచించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ఉన్నారు.

# కాంగ్రెతోనే అభివృద్ధి సాధ్యం: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్

.....కుర్మపల్లి గ్రామంలో కట్ట మహేష్ ఆధ్వర్యంలో 200 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**చింతపల్లి జూలై 18(మనం న్యూస్):** కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన కట్ట మహేష్ ఆధ్వర్యంలో భాజపా, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 200 కుటుంబాలు బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం రాత్రి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడుతూ...రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడవ ఖాయమని జోస్యం చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్క కు బెట్టి కేవలం రాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, పీఏసీఎస్ ఛైర్మన్ నరసింహరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దొంతం సంజీవ్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి వెంకటయ్యగౌడ్, చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, జడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ ఏవీ రెడ్డి, సీనియర్ నాయకులు సిరాజ్‌ఖాన్, లింగంపల్లి వెంకటయ్య, వైస్ ఎంపీపీ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



దాసరి శ్రీనివాస్ యాదవ్, దొంతినేని వెంకటేశ్వర్‌రావు, అంగిరేకుల గోవర్ధన్, మండల కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ రవినాయక్, హరినాయక్, రవిశంకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు నర్రా బాలు, చింతపల్లి కో-ఆర్డినేటర్ అష్రఫ్ పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉంటాం: లాలునాయక్



**చింతపల్లి జూలై 18(మనం న్యూస్):** నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడు భాజపా అండగా ఉంటుందని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలం రోటిగడ్డ తండాకు చెందిన నేనావత్ ఆశోక్ ఏడు ఏళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భాజపా శ్రేణులు మంగళవారం అతడ్ని పరామర్శించి ధైర్యం కల్పించారు. ఈ మేరకు మనోధైర్యంతో జీవితం సాఫీగా సాగించాలని సలహాలిచ్చారు. ఉచితంగా ఆయుర్వేద ఔషదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు దావా శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు ఎగిరిశెట్టి అనిత, పోలేపల్లి సర్పంచి కాసోజు బ్రహ్మాచారి, కుర్మపల్లి సర్పంచి బొడ్డు శ్రీనివాస్, సందపట్ల రాజేష్ సాగర్, ముడిగ వెంకటయ్య, బాదేపల్లి బాల్ జంగయ్యగౌడ్ సంతోష్, సుమన్ నాయక్, శేషు, బూతు అధ్యక్షుడు వంశీ, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



**పెన్ పహాడ్ జూలై 18 మనం న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూర్బ పాఠశాలలో డీఎస్పీ నాగభూషణం ఆదేశానుసారం సైబర్‌నేరాలపై విద్యార్థులకు మంగళవారం షీటీం నేరాలపై కళాబృందం చే అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భం గా వంద దయల్, సోషియల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, 1930 గురించి, సెల్‌ఫోన్ అనార్థాలు, చెడు వ్యవసనాలకు బానిస కాకుండా విద్యార్థులకు జాగ్రత్తల ను గురించి సూచించారు. ఈ కార్యక్ర మంలో షీ టిం సిబ్బంది మురళీధర్‌రెడ్డి, జాఫర్, ఆసీ యా, శ్రీనివాస్ సైదులు, లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

# పారిశుద్ధ్యం పడకేసింది....

...గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె కారణంగా లోపించిన పారిశుద్ధ్యం

**చింతపల్లి జూలై 18(మనం న్యూస్):** గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి అస్తవ్యస్తంగా తయ్యారైంది. చింతపల్లి మండలంలో 34 గ్రామపంచాయతీల న్నాయి. ఏ గ్రామంలో చూసిన చెత్తాచెదారం తో పాటు మురికి నీరు రోడ్లపై రావడం జరుగుతుంది. ప్రస్తుతం వర్షాకాలం...సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం పొంచి ఉంటుంది. వెంకటేశ్వరనగర్(మాల్) సాగర్-హైదరాబాద్ డివైడర్ మధ్యలో చెత్తా చెదారం సంచులు స్థానికులు వేశారు. సాయింత్రం 7 గంటల సమయంలో సూర్యా రిపోర్టర్ చరవాణీ ద్వారా సోషల్‌మీడియాలో సెండ్ చేశారు. సీఎం



కేసీఆర్ ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి 13 రోజులుగా సమ్మె చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కారించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

.........మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి



**చింతపల్లి జూలై 18(మనం న్యూస్):** విద్యుత్తు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు శాల్వాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల రైతు బంధు అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చాట యాదగిరి, పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేత

**సూర్యాపేట జూలై 18 మనం ప్రతినిధి:** పట్టణంలోని 30వ వార్డులో నియోజకవర్గ స్థాయి జగదీషన్న కప్ ఆటల పోటీలలో పాల్గొన్న విజేతలకు బిఆర్ఎస్ నాయకుడు గాలి సాయి మంగళవారం బహుమతులను అందజేశారు. అనంతరం మంత్రి జన్మదినంను పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలతో భారీ కేక్‌ను కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ..... సూర్యాపేటను జిల్లా గా మార్చి, పేట పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత మంత్రి జగదీష్‌రెడ్డికి దక్కుతుందని కొనియాడారు. సద్దల చెరువును మిని ట్యాంక్ బండ్, మెడికల్ కళాశాల, రోడ్డు విస్తరణ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్




వంటి నిర్మాణాలను చేపట్టడంతో పేట పట్టణానికే తలమానికంగా నిలిచిందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు హజార్ రంగయ్య, సందీప్‌నాయుడు, చింత రాంప్రసాద్, దాచేపల్లి సుజాత, తదితరులు పాల్గోన్నారు.

# బజరయ్య మృతికి సంతాపం



**పెన్‌పహాడ్ జూలై 18 మనం న్యూస్:** మండల పరిధిలోని దూపాడు గ్రామానికి చెందిన దొంగరి బజారయ్య సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా, మృతదేహానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించినవారిలో నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, జడ్పీటిసి అనిత, దొంగరి యుగేంధర్, ఇంద్రసేనారావు, నాగేశ్వరావు, నాగార్జున, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**తిరుమలగిరి జూలై 18 మనం న్యూస్:** నూతన పెన్షన్ విధానాన్ని పాత విధానాన్నే అమలు చేయాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ..... నూతన పెన్షన్ విధానం వలన రోజువారి కూలీ చేస్తున్న ఉపాధిహామి కూలీలకు పడే వేతనం కూడా రావడంలేదని తెలిపారు. ప్రమోషన్‌లతో కూడిన బదిలీలను వెంటనే సర్కార్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్లను ఏర్పాటు చేసి మౌళిక వసతులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసి నాయకులు చల్లగుండ్ల సోమయ్య, వీరు, చారి, హుస్సేన్ అంజయ్య, యాదయ్య, ఎల్లయ్య, సైదులు నాగయ్య, సోమయ్య, తదితరులు పాల్గోన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలపిన వీ.టి.నగర్ బీఆర్ఎస్ నాయకులు

**చింతపల్లి జూలై 18(మనం న్యూస్):** రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్( మాల్)కు చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్,యువజన నాయకులు బాదేపల్లి పులిరాజ్ గౌడ్ మంగళవారం కలిశారు. ఈ మేరకు శాల్వాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



కలసిన వారిలో రవి(దయాగ్నస్టిక్ నిర్వహకుడు), పాల్గొన్నారు.

# హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు.

**హాలియా, జులై 18(మనం న్యూస్ ):** హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లిమంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిలి గారి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లిరాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ గారు, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు గారు ,మాజీ ఆబ్కాబ్ చైర్మన్ యేదవెల్లి విజయేందర్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జీవ్వాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్ ,పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్ ,కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, ఎంపిటిసి వెంకటయ్య ,మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యనమల సత్యం , సర్పంచ్ లు మెండే సైదులు,నాగరాజు నాయకులు దొరపల్లి వెంకన్న ,బందిలి పెద్ద సైదులు ,పంగ లక్ష్మణ్ ,జింకల హరిప్రసాద్, తిరుమల్ , శ్రీను,సైదులు , రామలింగయ్య, జానకి రాములు ,మండల యూత్ అధ్యక్షులు నాగరాజు ,పట్టణ యూత్ అధ్యక్షులు సైదా చారి ,గార్లపాటి ఎల్లయ్య ,అఖిల్ మరియు ప్రజా ప్రతినిధులు ,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన వేదస్ శ్రీధర్



**నకిరేకల్, జూలై18,(మనం న్యూస్):**నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో అన్ని మండల గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన ర్యాలీలో పాల్గొని, గ్రామ పంచాయతీ కార్మికులకి మద్దతు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జ్యోతిబస్,నరేందర్ రెడ్డి, సాత్విక్,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి గర్ల్స్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని ధర్నా

**త్రిపురారం, జూలై 18 మనం న్యూస్:** త్రిపురారం మండలం సంద్రంలో ఎస్టి గర్ల్స్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని ధర్నా చేశారు త్రిపురారం మండల కేంద్రంలో ఎస్టి గర్ల్స్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి టి లక్ష్మి యుటిఎఫ్ సభ్యులు కె విజయలక్ష్మి, అంజిబాబు, సైదులు జిల్లా అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో మాట్లాడుతూ 24 సంవత్సరాలు అతి తక్కువ వేతనాలలో పనిచేస్తున్న నాగమణి అన్నారు రెండు సంవత్సరాలుగా పిఆర్సి అమలు కోసం ప్రభుత్వం చుట్టూ తిరిగి అమలు కాలేదు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఈ ధర్నా పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. సరోజ, సైదమ్మ, స్వాతి, కళ్యాణి, సక్రి,కమతదేవి,మౌళి, గ్యామ పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టు నుండి నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి



**కేతేపల్లి, జూల్మై 18,(మనం న్యూస్):** కేతేపల్లి మండలంలోని మూసి ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో వానాకాలం పంటకు కుడి, ఎడమ కాలువలకు మంగళవారం నాడు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నీటిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, కేతేపల్లి జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత సురేష్,కౌన్సిలర్లు,సైదులు, సామ శ్రీనివాస్ రెడ్డి, మంగినపల్లి రాజు, సోమ యాదగిరి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల, జులై 18(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణం లోని శ్రీ కనకదుర్గమ్మ గుడి సెంటర్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేయడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటల కరెంటు నిరంతరంగా అందిస్తున్న అలాగే చిట్యాల మున్సిపాలిటీకి అభివృద్ధికి సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి, మెన్నె సైదులు ,వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు , పొన్నం లక్ష్మయ్య బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,జిట్ట చంద్రకాంత్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిధులు , వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు, యూత్ నాయకులు పాల్గొన్నారు .



## ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయండి

**తిరుమలగిరి, జూలై18(మనం న్యూస్):** బిక్కిరువాగులో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఇసుక పరిరక్షణ కమిటీ సభ్యులు కోరారు.మంగళవారం ఇసుక పరిరక్షణ యాత్ర భువనగిరి నుండి తిరుమలగిరి తెలంగాణ చేరుకుంది. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇసుక పోవడం వలన జలాలు అడుగంటి పోయి రైతుల బోర్లు ఎండిపోతాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాను ఆపండి రైతుల ఆదుకొండన్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాను అవుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని చెప్పారు. ఇసుక లారీలు ఎవరు అడ్డుకున్న వారిపైన అక్రమ కేసులు నమోదు చేస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో మందుల సామేలు, భూపతి వెంకటేశ్వర్లు, చేడ చంద్రయ్య, ననుబాల మల్లయ్యయాదవ్, పులుసు సత్యం, ప్రభాకర్, బందెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు విరాళం



**వలిగొండ, జూలై 18 (మనం న్యూస్):** గత 14 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మండలం లోని ఏం.తుర్కపల్లి గ్రామానికి చెందిన తుమ్మల సంజయ్ వీరారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు భోజన ఖర్చుల నిమిత్తం 7,500 రూపాయలు తుమ్మల యుగంధర్ రెడ్డి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు వారికి కృతజ్ఞత లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరిసె రవి, ఇతాప రాములు, పాలకూర వెంకటేశం, రావుల బుచ్చిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్మికులు వడ్డెబోయిన వెంకటేశం, సూరార మధు, వట్టిపల్లి వెంకటేశం, రామ్మూర్తి పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రిని అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాస్ శ్రీధర్



**కేతేపల్లి, జూలై 18,(మనం న్యూస్):** కేతేపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు మౌలిక వసతులను పరిశీలించి స్కూల్లోని మరుగుదొడ్లను రెండు రోజుల్లో బాగు చేయించి, నీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ సింగిల్ విండో చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజు గౌడ్,వార్డ్ మెంబర్ శంకర్, వార్డ్ మెంబర్ రమేష్ ,నెమ్మికంటి శీను,విక్రమ్,లక్ష్మణ్,జానయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఘనంగా మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మునుగోడు, జులై 18 (మనం న్యూస్):** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో త... అభివృద్ధి చెందుతున్న మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరెన్నో అభివృద్ధి పనులు చేయాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దాడి శ్రీనివాస్ రెడ్డి, భవన%శీ% శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనంత స్వామి గౌడ్, ఎంపీటీసీలు చెరుకు కృష్ణయ్య, బొడ్డు శ్రావణి నాగరాజు, వనం నిర్మల యాదయ్య, మండల కోఆప్షన్ సభ్యులు రఫీక్, సర్పంచులు గుర్రాల పరమేష్, బొజ్జ సుజాత శ్రీను, బీఆర్ఎస్ నాయకులు లవలేష్, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు సిరిగమల్ల కిషోర్, మండల యువజన నాయకులు జంగిలి నాగరాజు మండల, యూత్ అధ్యక్షులు రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.



## అదుపుతప్పి ఆటో బోల్తా ఇద్దరు దుర్మరణం



**పెద్ద అడిశర్లపల్లి,జూలై 18(మనంన్యూస్) :**పి ఏ పల్లి మండలం లోని డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపు తప్పిన ఆటో ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని అజ్మాపురం సమీ పంలో మంగళవారం జరిగింది. గుడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మల్లేపల్లి నుండి అజ్మాపురం వైపు వెళ్తున్న ఆటో,డ్రైవర్ నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చెయ్యటంతో ఆటో పల్టీ కొట్టి ఇద్దరు దుర్మరణం చెందారు.మృతులు కొట్టాలగడ్డ తండా కు చెందిన జటావత్ గాస్యా (65),అజ్మాపురం గ్రామానికి చెందిన మంగళపల్లి మంగమ్మ(55) ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. మృతురాలు మంగమ్మ కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.



# ఘనంగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, జూలై18(మనం న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలోని మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ముద్దు బిడ్డ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఘనంగా కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆనంతరం మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు బడుగు వర్గాలకుఆదర్శ ప్రాయంగా నిలవడమేకాక అన్ని వర్గాల వారి అభ్యున్నతికి పాటు పడిన మహోన్నతమైన వ్యక్తిన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, రైతు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస నల్లు రామచంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులుసు యాదగిరి, తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్............**

మంగళవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ అన్నదాన కార్యక్రములను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి అంజయ్య పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం అన్నదానం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సూర్యాపేట జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని నేడు జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి వలన జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, సర్పంచ్‌లు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, దొంగరి సుధాకర్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పరెడ్డి సీతరాంరెడ్డి, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు దంతాల వెంకటేశ్వర్లు, జూలకంటి వెంకట్‌రెడ్డి, పొదిలా నాగార్జున, ఒగ్గు గోపి, జగన్, కట్ల నాగర్జున, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , గ్రామశాఖ అధ్యక్షుతు తదితరులు పాల్గొన్నారు.

**నాగారం...........**

ఘనంగా తెలంగాణ రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, హైస్కూల్, ప్రైమరీ హైస్కూల్‌లలో విద్యార్థి, విద్యార్థులకు మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్‌ల ఆధ్వర్యంఓ కేక్‌ను కట్ చేసి టపాకాయలను కాల్చి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యారాల రాంరెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యులు పొదిల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, నాగారంబంగ్లా గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెబోయిన మల్లేష్, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్, వేణురెడ్డి, ముకుందారెడ్డి, చిరంజీవి, యాదగిరి, నరేష్, అరుణ్, మహేష్, మురళి, రాములు, పవన్, లాజర్, రమేష్, మల్లేష్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో............**

జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం అర్వపల్లి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బారీ కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, వల్లపు గంగయ్య, బొడ్డు రామలింగయ్య, బైరబోయిన రామలింగయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు



**తిరుమలగిరి, జూలై18(మనం న్యూస్):** మండలంలోని వెలిశాల గ్రామంలో గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు మంగళవారం నిర్వహించారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు గడ్డం కిరణ్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఈనెల 14న ఖమ్మం జిల్లా ప్రాంతంలో గోపూజ కార్యక్రమం చేసి ప్రజలకు భక్తులకు గుడిలో అన్నదానం 15న వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి అయిన 30మంది పండ్లు, బ్రెడ్లు వివిధ ఆనారోగ్య సమస్యలున్న వారికి న్యూట్రిషన్ కిట్లు అందించామని తెలిపారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారాంపురం వృద్ధాశ్రమంలో వృద్ధులకు మూడు నెలలు సరిపోను నిత్యవసర సరుకులు ఇచ్చి ఆరోగ్య పరీక్ష చేయించామని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దేవేందర్, వెలిశాల గ్రామ సర్పంచ్ ఆకుల వీరయ్య, గోశాల ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జనగాం జిల్లా అధ్యక్షుడు గణేష్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు యాకు, గోశాల ప్రతినిధులు వెంకన్న, రాములు, సుమన్,రవీందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రాహుల్ గాంధీ పై చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూన్నాం:ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**అనంతగిరి, జూలై 18( మనం న్యూస్) :** కేటీఆర్ రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అనంతగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన కుటుంబం వారిది, రాహుల్ కి రైతన్న కష్టం తెలుసు, పేదవాడి ఆకలి తెలుసు, కడుపు నింపడం కోసం వారికి ఉపాధి చూపించడం తెలుసు , నాలుగు వేల కిలోమీటర్లు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిండు ఆ యాత్రలో ప్రతి ఒక్క వర్గాలకు చెందిన ప్రజలను కలిసి వాళ్ల సాధక బాధలు తెలుసుకున్నాడు , రాహూల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి మీది కాదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతులకు ఉచిత 24 గంటల నిరంతర కరెంటు ఇస్తున్నామని గత రెండు మూడు రోజుల నుంచి టీవీలలో పేపర్లలో స్టేట్మెంట్లు ఇవ్వడం జరిగింది బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసురుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 3500 విద్యుత్ సబ్ స్టేషన్లలో ఎక్కడైనా రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చూపించాలని , ఏదో కల్లబొల్లి మాటలు చెప్పి రాష్ట్ర ప్రజలను వీరి చేతగాని పాలన నుంచి పక్కదారి పట్టించడం కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అతి తొందరలోనే వారికి తగిన బుద్ధి చెప్తారని ఓ ప్రకటన లో తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చేతి గ్లౌజుల పంపిణి



**తుంగతుర్తి, జూలై18(మనం న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యుత్‌శాఖ మంత్రివర్యులు జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా తుంగతుర్తి స్థానిక ఎంపీటీసీ–2 చెరుకు సృజన పరమేష్ తుంగతుర్తి పారిశుద్ధ్య కార్మికులకు చేతులకు గ్లౌజులు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మార్కెట్ డైరెక్టర్ పులుసు యాదగిరి, బిక్షం, బొంకూరి నాగయ్య, బొజ్జ యాదగిరి, ఇరుగు సురేష్, తడకమల్ల రవికుమార్, నాగమల్లు, సోమేష్, మల్లిఖార్జున్, బొంకూరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై కళాజాతా




**జాజిరెడ్డిగూడెం, జూలై18(మనం న్యూస్):** జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ పథకాలపై జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హరితహారంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటెపాక ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కోదాడ,జులై 18 మనం న్యూస్:** నియోజకవర్గంలో మహిళా ప్రజాప్రతినిధులకు,పార్టీ నాయకులకు కనీస గౌరవం దక్కడం లేదని భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు,రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు లు అన్నారు. మంగళవారం మాజీ శాసనసభ్యులు చందర్ రావు నివాసంలో మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంత్రి జగదీష్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపి అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో నాటి ఉద్యమ కాలంలో 80 వేలకు పైగా సభ్యత్వాలు చేసి తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన కోదాడ నియోజకవర్గం లో ఉద్యమకారులకు కనీస గౌరవం దక్కడం లేదని,మహిళా ప్రజాప్రతినిధులను వివిధ కార్యక్రమాలలో అవమానపరిచే రీతిలో వ్యవహరిస్తున్నారని,ఈ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు,సర్పంచులు ఎంపీటీసీలు,జడ్పిటిసిలు ఎంపీపీలు,పార్టీలోని వివిధ కేడర్లో ఉన్న నాయకులు అందరి కృషితోనే విజయం సాధించామని,గెలుపొందిన తర్వాత గర్వంతో స్థానిక ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలపై,నాయకులపై కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టడం జరుగుతుందని,రాబోయే ఎన్నికల్లో సిట్టింగుకు టికెట్ ఇవ్వద్దని నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులపై జరుగుతున్న పరిస్థితులను ముఖ్యమంత్రి కేసీఆర్ కు వివరించినట్లు తెలిపారు.నడిగూడెం జడ్పిటిసి బాణాల కవితా నాగరాజు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మాదిగలకు,మహిళలకు కనీస మర్యాద లభించడం లేదని,ఇష్టా రీతిగా వ్యవహరించడంపై మనస్థాపానికి గురవుతున్నామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని నాయకులందరూ ఉమ్మడి నిర్ణయంతో కేసీఆర్ ను కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నట్లు తెలిపారు.కోదాడ నియోజకవర్గ పరిధిలోని భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు అభిమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు .మోతే జడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉద్యమ స్ఫూర్తితో తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి జడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,చిలుకూరు జడ్పిటిసి బొలిశెట్టి శిరీష



నాగేంద్రబాబు,చిలుకూరి ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య,బేతవోలు ఎంపిటిసి వట్టికూటి ధన మూర్తి,బేతవోలు ఎంపిటిసి నెమ్మాది సైదుబాబు,నడిగూడెం వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ మద్ది పద్మ వెంకటరెడ్డి,కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపనేని పద్మ నాగేశ్వరరావు,తీపిరిశెట్టి రాజు,రైతు సమన్వయ సమితి నాయకులు రాయపూడి వెంకటనారాయణ,భారత రాష్ట్ర సమితి నాయకులు కొక్కు లక్ష్మీనారాయణ,పిఎసిఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య,మాజీ కౌన్సిలర్ దండ వీరభద్రం,కాసాని మల్లయ్య,కాసాని వెంకన్న,సలిగంటి లక్ష్మణ్,గుండు విజయరామారావు,షేక్ రఫీ,అనంతుల మహేష్ గౌడ్,బెల్లంకొండ వీరబాబు,రామ నరసయ్య,పాండవుల కృష్ణ పాల్గొన్నారు.

# గర్భస్థ శిశువు మరణం

**- తృటిలో తప్పిన తల్లి మరణం**

**- పేరుకు వంద పడకల ఆసుపత్రి**

**- మధ్యాహ్నం 12 దాటితే ఒకరే డాక్టర్**

**(మొదటి పేజీ తరువాయి)**

హుటా హుటీన నల్లగొండకు తీసుకువెళ్లగా కడుపులో ఉన్న పసిపాప మరణించిందని తల్లిని క్షేమంగా బ్రతికించారు.బంధువులు డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా బేబీ మృతి చెందింది అని, నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ హాస్పిటల్ ముందు బేబీ మృతి కారణమైన డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని అలాగే తమకు న్యాయం చేయాలని హాస్పిటల్ ముందు బేబీ డెడ్ బాడీ తో ధర్నా చేయడం నిర్వహించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సాగర్ సిఐ బీసన్న సంఘటన స్థలానికి వచ్చి నచ్చచెప్పటం తో ధర్నా విరమించారు.

**-హాస్పిటల్ ముందు భారీగా పోలీసులు చేరుకున్నారు**

**ఆసుపత్రి సూపర్నెంట్ వివరణ**

హాస్పిటల్ సూపరెంట్ వివరణ కోరగా వింధ్య అనే మహిళ ప్రసవం కోసం హాస్పిటల్ కి తీసుకొచ్చారు. పరీక్షించిన తరువాత ఆపరేషన్ చేయాలని చెప్పాము.వారి బంధువులు మాత్రం నార్మల్ డెలివరీ కావాలని కోరారు.మేము బేబీకి కష్టం అవుతుందని చెప్పాము.ఐనా పర్వాలేదు అనడంతో నార్మల్ డెలివరీ చేస్తున్న క్రమంలో బేబీ బయటకు రావడం కొంత ఇబ్బంది ఏర్పడింది.దీనితో హాస్పిటల్ లో సరైన ఎక్విప్మెంట్ లేకపోవడంతో మరో హాస్పిటల్ కి పంపడం జరిగింది.అంతే తప్ప మా నిర్లక్ష్యం ఏమీ లేదు అని తెలిపారు.

# మోత్కూర్ లో ఘనంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ**



**మోత్కూర్, జులై 18 (మనం న్యూస్) :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్టింగ్ కట్ చేశారు అనంతరం మోత్కూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబొయిన రమేష్ మున్సిపాలిటీ అధ్యక్షులుబొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల ‌మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లీ వెంకటయ్య, కౌన్సిలర్ కురెళ్ల కుమార్ స్వామి,మండల యూత్ అధ్యక్షులు గణగని రాజేష్ మున్సిపల్ యూత్ అధ్యక్షులు కంచర్ల కాంత్ కుమార్ రెడ్డిమండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతినాయకురాలు డబ్బెటి శైలజ, బిఆర్ఎస్ నాయకులు వివిధ గ్రామ సర్పంచులు కౌన్సిలర్లు మండల మరియు మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు

### గట్టుప్పల లో నిర్మిస్తున్న కాంతి లాబరేటరీ పనులను వెంటనే నిలిపివేయాలి..

# వెల్మకన్నే గ్రామంలో జరిగిన ధర్నా, నిరసన

**చండూరు, జులై 18 (మనం న్యూస్) :** రోజు గట్టు ప్పల మండలం లోని వెలమకన్నె గ్రామం లో గ్రామ సర్పంచ్ చలమల్ల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నా నిరసన కార్యక్రమంలో కాంతి లబరోటరీస్ నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులను వెంటనే నిలిపివేయాలని ధర్నా సందర్భముగా గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం, అసరా ఫౌండేషన్ అధ్యక్షులు బోల్ల శివశంకర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం పుకార్లను సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారని, ప్రజలు పుకార్లను నమ్మవద్దని అధికార పార్టీలో ఉన్నప్పటికీ ధర్నా నిరసన కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉండి పనిచేస్తున్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు. ఏది ఏమైనా ఫార్మా కంపెనీనీ తరిమికొట్టే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గట్టుపల గ్రామ సర్పంచ్ కుమారి రోజా గారు పుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్ వెల్మకన్నే ఎంపిటిసి చాపల మారయ్య మాజీ ఎంపీటీసీలు గోపాల్ రెడ్డి దుర్గయ్య సిపిఐ సిపిఎం మండల కార్యదర్శి రమేష్ కర్నాటి మల్లేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత్తయ్య జర్నలిస్ట్ భీమ గాని మహేష్ నాయకులు భీమ గాని మల్లేశం యాదగిరి రెడ్డి రావుల రవి పెటియాల అంజయ్య బీమనపల్లి సత్తయ్య, నూర్ మహమ్మద్ మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

**- పల్లగొర్ల మోదీరాందేవ్**

**వలిగొండ, జూలై 18 (మనం న్యూస్):** ఈనెల 21న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి, జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలిరావాలని, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని, బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని బడ్జెట్లో బీసీలకు 5లక్షల కోట్లు కేటాయించాలని, బీసీలంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు అని అన్నారు. ఈ ప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు ఆరు శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు ఈ సిగ్గులేని రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదని, బీసీ బిల్లుకు మద్దతు తెలపకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బిల్లా సంతోష్, నేత, సురేష్, మానస గౌడ్, విగ్నేశ్వరి, రమాదేవి, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి

**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**(మొదటి పేజీ తరువాయి)**

..వ్యాపారులకు అందించే 20 వేల రూపాయల ఋణానికి సంబంధించి జిల్లాలో 2699 వీధి వ్యాపారులకు 19 కోట్ల 36 లక్షల ఋణ సౌకర్యం కల్పించడం జరిగిందని, వీధి వ్యాపారులకు మొదటి విడుత పది వేలు సకాలంలో చెల్లించిన వారికి రెండవ విడుతగా 20 వేలు సత్వరమే అందించాలని, పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సంక్షేమ రంగాలకు సంబంధించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, పథకాలను సకాలంలో గ్రౌండింగ్ చేపట్టి లబ్దిదారులకు మేలు చేకూర్చాలని, సామాజిక బాధ్యతగా విద్యా, త్రాగునీటి రంగాలలో బ్యాంకులు సహకారం అందించాలని తెలిపారు. ప్రజలకు, స్వయం సహాయక సంఘాలకు, మెప్మా సంఘాల మహిళలకు డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై, జాగ్రత్తలపై, మోసపురిత వ్యవహారాలకు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఎలక్షన్ విధులకు సంబంధించి ఉద్యోగుల వివరాలను అందించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. నాబార్డు ద్వారా రాబోయే 2023-24 సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఋణ ప్రణాళికను జిల్లా కలెక్టరు విడుదల చేశారు. జిల్లాలో 3707.95 కోట్ల ఋణ లక్ష్యంగా నాబార్డు నిర్ణయించింది. దీనిలో వ్యవసాయరంగానికి 2236.56 కోట్లు, సూక్ష్మఋణ ప్రణాళికకు 169.01 కోట్లు, విద్యారంగానికి 25 కోట్లు, గృహ నిర్మాణానికి 116 కోట్లు, ఇతర మౌళిక వసతులకు 21 కోట్లు, సోలార్ ఎనర్జీ సంబంధించి 15 కోట్లు బ్యాంకుల ద్వారా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ అధికారి కె. శ్రీరామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఆర్బీఐ లీడ్ జిల్లా అధికారి విభవ్ వ్యాస్, నాబార్డు డిడిఎం వినయ్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రమేశ్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన తెలంగాణ రైతు ఆత్మ గౌరవానికి ప్రతీక

- ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్
- ఆయా గ్రామాల్లో భారీగా తరలివచ్చిన రైతులు
- నీలయగూడెంలో రైతు వేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్
- రైతు సంక్షేమ పరవాదిగా ముఖ్యమంత్రి కెసిఆర్ 9 ఏళ్ల పాలన సాగింది

**త్రిపురారం, జులై 18 మనం న్యూస్:** త్రిపురారం మండలం వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతదన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో త్రిపురారం మండలంలో నీలాయిగూడెం, త్రిపురారం, దుగ్గేపల్లి గ్రామాల్లో రైతు సమావేశాలు దేశం లో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలులిరైతు బంధు పథకం కింద ఎకరాకు పదివేల పెట్టుబడి సాయం, మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయల సహకారం, వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందజేయడంతో పాటు రాష్ట్రంలో నీటి తీరువా రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే దేశంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.కానీ ధాన్యం కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వెన్నుచూపితే రాష్ట్రంలో రైతు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది.ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత విద్యుత్ వలన రాష్ట్రంలో రైతులంతా మూడు పంటలు సాగు చేస్తున్నారులి లికాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా రైతు సంక్షేమం గురించి ఆలోచించలేదు.



ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం అధికారంలోకి వచ్చాక ప్రజాధనాన్ని దోచుకోవడం, దాచుకోవడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల నైజం.

## నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో., ఘనంగా విద్యుత్ శాఖా మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్గొండ జులై 18( మనం న్యూస్):** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ,నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.వేదమంత్రోచ్చారణలతో పూర్ణకుంభంతో.. స్వాగతం పలికిన వేద పండితులు.వేద పండితులు, మౌలానాలు , పాస్టర్లు,మంత్రి ఆయురారోగ్య ఐశ్వర్యాలు, రాజకీయ ఉన్నతిని,కాంక్షిస్తూ ఆశీర్వచనాలు.భారీ కేక్ కట్ చేయించి.. దుశ్శాలువ, ఖడ్గం తో ఘనంగా సన్మానించిన కంచర్ల.మంత్రిగారికి బొకేలతో...శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ శాఖల. జిల్లా ఉన్నతాధికారులు.నియోజకవర్గంలోని నలుమూలల నుండి పట్టణం మరియు నాలుగు మండలాల నుండి భారీ సంఖ్యలో హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు... ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు.మంత్రి గారికి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ సీనియర్ నాయకులు నిరంజన్ వలి, కటికం సత్తయ్య గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్... అభిమన్యు శ్రీనివాస్.. కనగల్ తిప్పర్తి ఎంపీపీలు కరీం పాషా నాగులమంత విజయలక్ష్మి కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం... పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్., తిప్పర్తి కనగల్ నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు... పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య దేప వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు... పాశం సంపత్ రెడ్డి వంగాల సహదేవరెడ్డి ఆలకుంట్ల నాగరత్నం రాజు దోటి శ్రీనివాస్., తదితరులున్నారు.

## ఘనంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆత్మకూర్ (ఎం), జూలై 18 (మనం న్యూస్):** విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం పిఎస్ గార్డెన్ లో ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, గడ్డం దశరథ, ఎస్ అరుణ, కోర వెంకన్న, పంజాల వెంకటేష్ గౌడ్, లగ్గాని రమేష్ పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో సెంటర్ లైన్ రోడ్డు మంజూరు...

- అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే... - డీసీసీబీ జిల్లా చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి

**ఆత్మకూరు (ఎం), జూలై 18 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని పాత ఊరు 2 కిలోమీటర్ల వరకు సెంటర్ లైన్ విద్యుత్ స్తంభాలతో డబల్ రోడ్డు మంజూరు అయ్యిందని డిసిసికి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్వరలో మంజూరైన రోడ్డు 1.79 కోట్లతో టెండర్లు పూర్తి కాగానే పనులు మొదలు పెడతారని అన్నారు. కాప్రాయపల్లి నుండి మోదుగుబావి గూడెం వరకు 5.50 కోట్లతో రోడ్డు మంజూరు అయ్యిందని అన్నారు. 9 గ్రామపంచాయతీలలో రెండవ దశలో శంకుస్థాపన చేశామని అన్నారు. 7 సబ్ సెంటర్లకు 26 మంజూరు అయ్యాయని అన్నారు. భూగర్భ జలాలు కాపాడేందుకు చెక్ డాములు నిర్మించామని, 22 గంటల కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు అన్నట్లు రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ఆరోపించారు. నాడు 2014లో ఎలా



ఉందో 2023 ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రైతుల పక్షపాతి అయిన సీఎం కేసీఆర్ దాన్యం 1.30 మెట్రిక్ టన్నుల కొన్న ఘనత కెసిఆర్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు బిసు చందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి చైర్మన్ యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, పి పూర్ణచందర్ రాజు, మండల అధ్యక్షులు సోలిపురం అరుణ, కోరే వెంకన్న, యాస రంగారెడ్డి, బూడిద శేఖర్, నాతిరాజు, మార్కెట్ డైరెక్టర్ జి శంతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక గాంధీనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంచారు అనంతరం బి ఆర్ ఎస్ జిల్లా యువజన నాయకులు కూరెళ్ళ పరమేష్ విద్యార్థుల కు క్రీడా వస్తువులు (వాలీబాల్, రింగ్ బాల్, క్రికెట్ బాల్, చెస్ బోర్డు, స్కిప్పింగ్ అందజేశారు ఈ కార్య క్రమంలో మున్సిపాలిటీ అధికార ప్రతినిధి మెంట నాగేష్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు తోట ప్రమీల, %ూ%. జానయ్య, బి ఆర్ సీనియర్ నాయకులు నకిరేకంటి శ్రీను, 12వ వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము సైదులు, కూరెళ్ల మహేష్,కూరెళ్ల నరేష్, కూరెళ్ళ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

**మోత్కూర్, జూలై 18 (మనం న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా వంగాల సత్యనారాయణ మాట్లాడుతూ దేశం కోసం త్యాగాలు చేసి తెలంగాణ ఇచ్చిన కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీపై స్థాయి మరిచి వాళ్ళ భిక్షతో నేడు మంత్రి వైన నువ్వు వారిపైనే ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం నీ అధికార మదానికి అద్దం పడుతుందని అన్నారు రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుమారు 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేయడమే కాక దేశంలో ఉన్నటువంటి అనేక వ సమస్యలను తెలుసుకోవడం కోసం శ్రమిస్తూ అందులో భాగంగా రైతుల సమస్యలు తెలుసుకోవడానికి రైతుల దగ్గరికి వెళ్తే నువ్వు దానిని జీర్ణించుకోలేక రాహుల్ గాంధీ గురించి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతావా నీకేం తెలుసు నువ్వు తెలంగాణ రాకముందుకు అమెరికాలో బాత్రూములు కడిగి బతికినోనివి సోనియా గాంధీ పుణ్యమా అని నీ కుటుంబం మొత్తం అధికారాన్ని



అనుభవిస్తూ తెలంగాణ రైతులను నిలువునా ముంచుతున్నారని రైతుల మీద ప్రేమఉంటే మీరు రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ ఏమైందని ఉచిత ఎరువులు హామీ ఏమైందని ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా రైతుల సమస్యలు తెలుసుకుంటన్న రాహుల్ గాంధీ ని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఇకనైనా అహంకారం తగ్గించుకోవాలని లేకపోతే మీకు తగిన బుద్ధి చెప్తాం అని అన్నారుఈ కార్యక్రమంలో పర్రెపాటి యుగేందర్, మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్,పురుగుల నరసింహ,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, రాచకొండ బాలరాజ్,ఎర్రబెల్లి యాదయ్య,ఉయ్యాల అంజయ్య,అన్నెపు నరసింహ,పట్టూరి అంజయ్య,బందెల రవి, కొప్పుల రవీందర్ రెడ్డి, నిమ్మల శీను,అవిశెట్టి కిరణ్,బుర్ర యాదయ్య,నోముల రమేష్,ఉప్పలయ్య,కోల శివ,గుంషావలి,బుర్ర నర్సయ్య,షేక్ శ్రీను పాల్గొన్నారు

## ఆర్మీ ఉద్యోగి ల్యాండ్ ఆక్రమణపై ఎట్టకేలకు చర్యలు చేపట్టిన పోలీస్ ఆఫీసర్లు..!

### ఏఎస్ఐ ప్రభాకర్ పై కేసు నమోదు..!

**మిర్యాలగూడ జులై 18 (మనం న్యూస్)** :నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో నివాసం ఉంటున్న ఆర్మీ ఉద్యోగ దంపతులు మేక రవికిరణ్, జమునకు చెందిన ల్యాండ్ ను ఆక్రమించిన ఓ ఏఎస్ఐ పై పోలీస్ ఆఫీసర్లు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు.తమ భూమిని ఆక్రమించారని ఆధారాలతో సహా ట్రాఫిక్ ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ పై బాధిత ఆర్మీ దంపతులు ఇటీవల టూటౌన్ లో ఫిర్యాదు చేశారు. తాను ఆర్మీ ఎస్ఎస్ బీ వింగ్లో రవి కిరణ్ విధులు నిర్వహిస్తూ హైద్రాబాద్లో ఉంటున్న వేళ... మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్ నగర్లోని సర్వే నెంబర్ 874/1లో తన తల్లి మేక సీతమ్మ పేరిట ఉన్న 160 గజాల ఖాళీ భూమిని తమ స్థలం పక్కనే నివాసం ఉంటున్న ఏఎస్ఐ ఆక్రమించిన విషయమై ఇటీవల అన్ని ఎవిడెన్స్ తో ల్యాండ్ ఓనర్ జమున టూటౌన్ పీఎస్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం రాత్రి సదరు ఏఎస్ఐపై టూటౌన్ పీఎస్లో 447,427, 506 సెక్షన్ల కింద కేసు నమోదైంది. అయితే మిర్యాలగూడ మున్సిపాలిటీ సహా శివార్లలో గజం రూ. 30 వేల పై చిలుకు ధరలు పలుకుతున్న నేపథ్యంలో ప్రైవేట్, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, వివాదాలు అధికమయ్యాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్మీ ఉద్యోగి తన భూమి ఓ ఏఎస్ఐ కబ్జా చేసిండ్రన్న ఫిర్యాదుతో ఏఎస్ఐ పై కేసు నమోదు కావటం పట్టణంలో సాగుతున్న భూ ఆక్రమణల దందా వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖల్లో భూ రికార్డుల నిర్వహణ లోపభూయిష్టంగా ఉండటంతో భూ ఆక్రమణల పర్వం యదేచ్ఛగా కొనసాగుతుండగా బాధితులు తమ భూమిని రక్షించుకునేందుకు విలువైన సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ భూ ఆక్రమణలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ఆఫీసర్లు బాధితుల పక్షాన నిలబడి సహకరిస్తే భూ వివాదాలు నియంత్రణలోకి వస్తాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# చాడా కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్గొండ – జూలై 18( మనం ప్రతినిధి ) :**తెలంగాణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా నేడు పట్టణంలోని పెద్ద బండ కాలనీలోని మినీ ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన ఉద్యమ కారులకు సన్మానం చేసిన రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారువారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారుబి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి మాట్లాడుతూనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసిన ఉద్యమకారులకు చాడా కిషన్ రెడ్డి గారు శాలువాల మేమొంటంలతో ఘనంగా సన్మానించడం జరిగింది..కెసిఆర్ గారి ముందుచూపు ఆలోచనతో రాష్ట్రం అన్ని రంగాలలో విజయం సాధిస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మూడు జిల్లాలుగా ఏర్పాటు చేసి నల్గొండ, సూర్యాపేట జిల్లాకు మెడికల్ కాలేజీలు మంజూరు చేశాడుసాగునీటి రంగంలో జిల్లాను జిల్లా మంత్రి సారథ్యంలో సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు.రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఆసరా వృద్ధాప్య పింఛన్లు వంటి ఎన్నో కార్యక్రమంలో పేదల పక్షపాతిగా వ్యవహరిస్తున్నది మన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు.నల్గొండలో



ఉద్యమకారులకు గుర్తింపు లేదు , .ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర అధినాయకత్వానికి కోరారునల్గొండ లో ఇతర పార్టీల నుండి వచ్చిన వారు పోస్టరలపై వేరే పోస్టర్లు అతికించడం వాల్ రైటింగ్ లను కావాలనే తుడిపించి వారికి సంభందించిన వాల్ రైటటింగ్ రాపించికోడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని అన్నారు. ఏది ఎమైనా కే సి ఆర్ నాయకత్వం లోనే పనిచేస్తాము అని తెలిపారు.రాష్ట్ర అధినాయకత్వం అవకాశం కల్పిస్తే నల్గొండ నుంచి ఎమ్మెల్యే పోటీ చేస్తా అని,తనకు ప్రజలు అండగా ఉన్నారు అని అన్నారు.ఈ సారి నల్గొండ ఎమ్మెల్యే టికెట్ ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎంపీపీ నారాయణ బిక్షం యాదవ్ మాజీ మార్కెట్ డైరెక్టర్ బక్కయ్య ముస్తఫా పోలే వెంకటాద్రి సుధాకర్ రెడ్డి లతీఫ్ వెంకటాచారి చంద్రారెడ్డి ముక్కామల వెంకన్న యాదవ్ చల్ల కోటేష్ యాదవ్ ఉప సర్పంచ్ దాసరి వెంకన్న మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవి మండల పరమేష్ విజయ్ మారయ్య జిల్లా పెల్లి ఇంద్ర జాల నగేష్ లింగయ్య గౌడ్ మహేష్ గౌడ్ సైదులు కంచర్ల శ్రావణ్ గౌడ్, కొండాపురం అరుణ్ మరియు ఉద్యమ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

-బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు
- దేవరకొండ ఎమ్మెల్యే,నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీంద్ర కుమార్



**పెద్ద అడిశర్లపల్లి జులై18(మనం న్యూస్) :** మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలం ఎర్రగుంట తండాకు చెందిన 40మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కేసీఆర్ అని అన్నారు.దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు దిక్కులేని పార్టీగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో 2014 సంవత్సరానికి ముందు ఆకలి చావులు ఉండేవి. నేడు కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రజల మూడు పూటలు కడుపు నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందన్నారు.నేటికీ బిజెపి పాలిత ప్రాంతాలలో ప్రజల ఆకలి చావులు కొనసాగుతున్నాయి.రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత విద్యుత్ 24 గంటలు అందిస్తున్నామన్నారు.యావత్ భారత దేశం ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం నిరీక్షిస్తుందన్నారు.నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలన్నే పకడ్బందీగా అమలవుతున్నాయంటూ కితాబిచ్చారు.దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన కేసీఆర్ పాత్ర కీలకం కానుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంజి రెడ్డి,రమావత్ చందు,శ్రీను,బొడ్డుపల్లి కృష్ణ,వెంకటయ్య, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని.. ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి



**వేములపల్లి జులై 18 ( మనం న్యూస్):**
లారీ టైరు పగిలి ట్రాక్టర్ ను ఢీకొట్టగా ట్రాక్టర్ బోల్తా పడగా డ్రైవర్ చిట్టి మల్ల వెంకన్న(28) మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని అద్దంకి నార్కట్పల్లి రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన లక్ ప్రకాష్ ట్రాక్టర్ యజమాని వద్ద డ్రైవర్గా వెంకన్న పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ ముందు టైరు బేరింగ్ మరమ్మతుకు గురైంది. కాగా బేరెంగును సరి చేసేందుకు మెకానిక్ వద్దకు ట్రాక్టర్ను తీసుకొని వెళుతుండగా మండల కేంద్రంలోని మసీదుకు సమీపంలో ట్రాక్టర్ వెనుకను వైపు నుంచి వస్తున్న లారీ టైరు పగిలి ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ తిరగబడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పై ఉన్న వెంకన్న మీద ట్రాక్టర్ పడిపోవడంతో స్థానికులువెంకన్నను బయటకు తీసి చికిత్స నిమిత్తము నల్గొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు.

## పీడిత ప్రజల విముక్తి కై పోరాడిన నాయకుడు ప్రకాశం శర్మ

**మోత్కూర్, జులై18(మనం న్యూస్) :**
ప్రకాశం శర్మ ఆశయంతో నేటి యువత ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు.మంగళవారం ప్రకాశం శర్మ గారి 7 వ వర్ధంతి బుజిలాపురం గ్రామంలో శాఖ కార్యదర్శి మాంద్ర చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.ఆర్ ఎస్ ఎస్ బీజేపీ, మతోన్మాద భావజాలం, సమాఖ్య భారత జాతీయ వాదాన్ని, దేశ ప్రజలను, మతపరమైన మార్గాల్లో విభజిస్తుందనిది దేశానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. ప్రభుత్వ విదానాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ, అణచివేయాలని చూస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని మరచి, మత రాజకీయాలను ప్రోచహిస్తుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వ విధానాలు మార్చు కొకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలను, వామ పక్షాలు, ప్రజాతంత్ర, లౌకిక వాదులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ఉద్యమాల ద్వారా, ఐక్యంగా తిప్పి కొట్టాలని, మనువాద భావజాలాన్ని వెనక్కి కొట్టడమే లక్ష్యంగా జరిగే ఉద్యమాలలో, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరు నరహరి శర్మ మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనాయని అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు ఉద్యమాలలో కి రావాలని పిలుపు నిచ్చారులి.ఈ కార్యక్రమంలోసీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, సీపీఎం పార్టీ మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చింతల కృష్ణరెడ్డి, సీపీఐ నాయకులు పైల్ల యాదిరెడ్డి, యం తిరుపతి రెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పైళ్ళ రామ్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వలస వాదులకు టికెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు..! డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్




**మిర్యాలగూడ జులై 18 (మనం న్యూస్) :**వలసవాదులకు టికెట్లను ఇచ్చే ప్రసక్తే లేదని పార్టీలో క్రమశిక్షణ పాటించకుంటే బహిష్కరణ తప్పదని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తేల్చి చెప్పారు. మంగళవారం దామరచర్ల మండల పరిధిలోని వాడపల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. మిర్యాలగూడలో కాంగ్రెస్ అభ్యర్థిని ఇంకా ఎవరిని ప్రకటించలేదని, ఇమేజ్ పెంచుకునేందుకు ప్రత్యేక సభలు సమావేశం నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఏళ్ల తరబడి పార్టీకి పని చేసే వారికే చాన్స్ దక్కుతుందన్నారు. పార్టీ హై కమాండ్ దే తుది నిర్ణయమన్నారు. పార్టీ టికెట్ ఎవరికి కేటాయించిన గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ లీడర్లు పొదిల శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, కందుల నరసింహా రెడ్డి,పగిడి రామలింగయ్య తదితరులున్నారు

## ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆధ్వర్యంలో మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ జులై 18 (మనం న్యూస్)** : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అద్వర్యంలో భారీ కేక్ కట్ చేసి మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అద్యక్షులు చింతరెడ్డి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్, మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మండల రైతు సమితి అద్యక్షులు గడగొజు ఏడుకొండలు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భోగవెల్లి వెంకటరమణ చౌదరి, కొత్త మర్రెడ్డి, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారికుంట తండాలో ఘనంగా శీతల పండుగ



**అడవిదేవులపల్లి, జులై 18, (మనం న్యూస్ ):** మండల పరిధి లోని బంగారికుంట తండ గ్రామపంచాయతీలో మంగళవారం గిరిజనులు శీతల పండగను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా తండాలో చిన్న,పెద్దలు,మహిళలు అందరూ కలిసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు నైవేద్యం పెట్టి పూజలు నిర్వహించినారు. గ్రామ ప్రజలు అందరూ సుభిక్షం గా ఉండాలని వర్షం బాగా కురవాలని , పంటలు సమృద్ధిగా పండాలని ,గొడ్డు గోదా బాగా ఉండాలని,ఊరు అభివృద్ధి చెందాలని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల ఎంపిటిసి కుర్ర కాంతి కృష్ణకాంత్, సర్పంచ్ కుర్ర సుజాత,ఆల కుర్ర పుల్ సింగ్, శ్రీను కరంతోతు రంగ, రవి, అజ్మీరా శ్రీను, దేవా, బొద్య, బాలాజీ, సేవ, పుల్ సింగ్, హాతీరం, మేశ్య, బాల, అంజి, రాజు, డెక, లింగా, బికరి, రుప్ సింగ్, హరి, మంగ్త, మన్న, వెంకటేశ్వర్లు, కొట్య, శంకర్, సక్రు,రంగ, లక్మా ,తదితరులు పాల్గొన్నారు.